ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని వెంకటనగరం శివారు రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించి, నగదు బహుమతి అందజేశారు. మార్కుల్లో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఎం.విజయేంద్రకు రూ. 5 వేలు, రెం డవ స్థానం సాధించిన శివరామకృష్ణ కు 2,500 రూపాయలు మాజీ సర్పంచ్ జోడిపిల్లి శ్రీనివాస రావు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో సర్పంచ్ వంకా వెంకటరమణ, హెచ్ఎం రహమాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్యాగమూర్తులను స్మరించుకుందాం

జాతీయ పతాకం ఎగరవేసిన మంత్రి అనిత

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర హోం వ్యవహారాలు, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత గురువారం ఉదయం జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం త్రివర్ణ పతాకానికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్‌లతో కలిసి వందన సమర్పణ చేశారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగరవేసి, పోలీస్ గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. వివిధ పాఠశాలలకు చెందిన 11 విద్యార్థినీ, విద్యార్థుల బృందాలు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక నృత్యాలను తిలకించారు. ఈ సందర్భంగా

చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను మంత్రి అందజేశారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కొక్కిరాపల్లి, విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి, ఎంజెపిఏపి బీసీ రెసిడెన్షియల్ స్కూల్, తానాం, విద్యార్థిని విద్యార్థులకు రెండవ బహుమతి, జడ్పీ గర్ల్స్ హై స్కూల్, కశింకోట, విద్యార్థిని విద్యార్థులకు మూడవ బహుమతిగా ఎంపిక చేసి బహుమతులను మంత్రి అందజేశారు.

194 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాల ప్రధానం

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ సిబ్బందికి ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవిలతో కలిసి మంత్రి వంగలపూడి అనిత అందజేశారు.

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు

మహిళాభివృద్ధి , సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ సమగ్ర శిక్ష అభియాన్, జీవీఎంసీ, మెప్మా, అటవీశాఖ, ఉద్యాన శాఖ, ఏపీఎంఐపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్లు, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి అనిత సందర్శించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు, అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, సిపిఓ రామారావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, మండల రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి రత్నకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ రమణ చేతుల మీదగా జెండా ఆవిష్కరణ చేశారు. కృష్ణదేవి పేట అటవీ శాఖ కార్యాలయంలో ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ అధికారి మహమ్మద్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను నిరంతరం గుర్తు చేసుకోవాలని వారు అన్నారు. ఎందరో మహానుభావులు చేసిన పోరాటాలు త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అని కొనియాడారు.

చీడికాడ: మండలంలోని 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కూరచా జయమ్మ, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రమేష్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ వెంకటరావు, వరాహపురం సచివాలయంలో గొల్లవిల్లి చిన్నమ్మలు, హైస్కూల్‌లో హెచ్ఎం వరాహమూర్తి, తునివలసలో సర్పంచ్ పడాల హైమాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

నక్కపల్లి: మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ ప్రాంతాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జాతి పిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని, పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అంబేద్కర్, యాభై పడకల ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్, కేజీబీవీ పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సలీం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గౌసి జిలాని బేగం, ఎస్బిఐ బ్యాంక్ వద్ద మేనేజర్, నక్కపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, పోలీస్ స్టేషన్ వద్ద అంబటి విజయకుమార్, రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్ సువర్ణ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, ఐసిడిఎస్ కార్యాలయాల్లో శ్రీవిద్య తదితరులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ పాఠశాలల్లోని నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఎంఈఓ నరేష్, డిటి చైనులు, ఎస్సై సన్నీ బాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ వీసం రామకృష్ణ, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వీసం అచ్చిరాజు, నాని బాబు, అల్లాడ కొండబాబు గొడుగుల బంగార్రాజు, కర్రీ బాబ్జి, సురేష్, కొల్లాటి నానాజీ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, అద్దూరు భూషణం, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ, అద్దూరి లోవరాజు, మీసాల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జానకమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రమణయ్య, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద ఆయా కార్యాలయాల యాజమాన్యం

జాతీయ జెండాను ఎగరవేశారు. కైలాసపట్నం గ్రామంలో ఎన్డీఏ కూటమి యువ నాయకులు కోలా రమేష్, కోలా శ్రీను వారి ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయులు సంగరాతి అప్పారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు జానకి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి లింగం నాయుడు, డాక్టర్ నరేష్, సుంకర బాబ్జి చేతుల మీదుగా వయోవృద్ధులకు చీరలు పంపిణీ చేసి, పెద్దలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు భీముని మాణిక్యాలరావు, పురం నరసింహారావు, అప్పికొండ రమేష్, మద్దాల భాగ్యరాజు, తంగేటి రాంబాబు, వంకల వెంకట అప్పారావు, గంట నాగరాజు, సప్పారపు సత్తిబాబు, పాడి నరసింహమూర్తి, ఎత్తుల అప్పారావు, కుడుముల రమణ పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కోన లోవ లక్ష్మి, అడ్డ రోడ్డులో నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ అప్పన్న, ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఏ.విభూషణరావు, ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. గుడివాడ పంచాయతీ కార్యాలయంలో పలువురికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ ప్రసాద్ రావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో చంద్రరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రామకృష్ణారావు, పిహెచ్‌సిలో వైద్యాధికారి సీతారామలక్ష్మి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీరామ్ మూర్తి, రీ సర్వే డిటి కృష్ణమూర్తి, ఆర్ఐ జెట్టి, వీఆర్వోలు సూర్యనారాయణ, లక్ష్మణరావు, ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మీ, ఎంఈవో మూర్తి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచిలి: అలనాటి స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమే నేటి మన స్వేచ్ఛ భారతమని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి నేతృత్వంలో కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో ట్రిపుల్ ఇంజిన్ సర్కారు పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, ఎంపీడీవో అప్పలనాయుడు, సబ్ రిజిస్ట్రార్ అప్పారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాస్‌రావు, కూటమి నాయకులు, గ్రామీణ పట్టణ పోలీసులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: ప్రతి ఒక్కరూ ఇళ్ల పైన, తమ వాహనాలకు జాతీయ జెండా పెట్టుకొని తమ దేశభక్తిని చాటుకున్నారు. ఒకొక్కరు ఒక్కొక్క విధంగా ఇండిపెండెన్స్ డే వేడుకలు జరుపుకుంటున్నారు. గురువారం ఇండిపెండెన్స్ డే సందర్భంగా మత్స్యకార గ్రామమైన పూడిమడకలో యువకులు వినూత్నంగా సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఎత్తైన కొండపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మేరుగు అచ్చిబాబు తదితర మత్స్యకార యువకులు ఉన్నారు.

వి.మాడుగుల: మండలంలోని ఘాట్ రోడ్ జంక్షన్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాయపరెడ్డి కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది సమరయోధుల త్యాగఫలం నేటి మన స్వాతంత్ర జీవనానికి కారణమని, అటువంటి వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. అనంతరం నియోజకవర్గంలో జనసేన క్రియాశీల సభ్యత్వాలు చేయడానికి కృషి చేసిన 20 మంది సభ్యులను శాలువాతో సత్కరించి మెమెంటో అందించారు. సన్మానం పొందిన వారిలో ఘట్టా రామారావు, గర్రెడ్డి శివాజీ, దాసరి అచ్యుతరావు, పిల్ల నాయుడు, తాటికొండ సత్తిబాబు, గుమ్మడి సంతోష్, కుంచా అంజిబాబు, చామంతుల జగన్, పిల్ల నాయుడు, పిల్ల సత్యనారాయణ, గుమ్మాల నానాజీ, దయ యాదవ్, పాము నాగరాజు, అప్పలనాయుడు, ఆర్లి అంజిబాబు, తాటికొండ రామకృష్ణ, సత్తిబాబు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వీర సురేఖ, ఉపాధ్యక్షులు దయా యాదవ్, కెవి మూర్తి మాడుగుల, చీడికాడ, కే.కోటపాడు జనసేన నాయకులు జనసైనికులు భారీగా హాజరయ్యారు.

పాయకరావుపేట: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాయకరావుపేట మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఇసరపు పార్వతి, పోలీస్ స్టేషన్లో సీఐ పి.అప్పలరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో, శ్రీ ప్రకాష్ విద్యాల సంస్థల్లో, బాలికల ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ

సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, సీపీఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు, మండల విద్యాశాఖ అధికారి కే.ఎన్.గాంధీ, ఈవోపీఆర్డి చంద్రశేఖర్, గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి: దేవరాపల్లి మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రధాన కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయంలో, రెవెన్యూ, పోలీస్ స్టేషన్, గ్రామ సచివాలయం అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ జెండాను ఎగురవేశారు. మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. మండలంలో అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామ సచివాలయాలలో జెండా వేడుకలు నిర్వహించారు.

విద్యార్థిని అనితకు జిల్లా స్థాయి బహుమతి

విశాలాంధ్ర - కే.కోటపాడు: కే.కోటపాడు హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న జి.అనితకు జీవవైవిధ్యం - సంరక్షణలో యువకుల పాత్ర అనే అంశంపై డిబేట్ నిర్వహించగా ఆ విద్యార్థినికి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం లభించింది. అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా షీల్డ్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ దీపిక తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తమ పాఠశాలకు జిల్లా స్థాయి బహుమతి సాధించిన అనితను ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, సైన్సు ఉపాధ్యాయులు ఎర్రునాయుడు తోటి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కెనరా విద్యా జ్యోతి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని పరవాడ కెనరా బ్యాంక్ బ్రాంచి మేనేజర్ రమేష్ అన్నారు. తానాం ప్రభుత్వ పాఠశాలలోని ఉత్తమ విద్యార్థినిలకు గురువారం ఆయన కెనరా విద్యాజ్యోతి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తమ వంతు సాయం అందించే కార్యమంలో భాగంగా కెనరా బ్యాంకు డా. బీ.ఆర్ అబేద్కర్ విద్య జ్యోతి పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఆర్థిక సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 5 నుంచి 7వ తరగతి చదువుతున్న ముగ్గురు ఉత్తమ విద్యార్థినీలు ఒక్కొక్కరికీ రూ.3 వేలు చొప్పున, 8 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ముగ్గురు ఉత్తమ విద్యార్థుల ఒక్కొక్కరికీ 5వేలు చొప్పున మొత్తం ఆరుగురు విద్యార్థులకు రూ.24 వేలు అంద జేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న వడ్డాది త్రినాథ్

విశాలాంధ్ర - చోడవరం: ఆత్యవసర సమయాల్లో ఆపన్న హస్తం అందించే 108 వాహనం విశాఖ జిల్లా మేనేజర్ వడ్డాది త్రినాథరావు (రవి) ఉత్తమ ఉద్యోగి అవార్డును రెవెన్యూ మంత్రి ఏ.సత్యప్రసాద్ చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ప్రభుత్వ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన ఉద్యోగులను గుర్తించి, వారి సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం తరపున అవార్డులతో సత్కరించారు. ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్న వడ్డాది త్రినాథ్ (రవి) చోడవరానికి చెందిన వాడు కావడంతో ఎమ్మెల్యేతో సహా పలువురు ప్రముఖులు మిత్రులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ వీఆర్వోగా గోపి

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న గోపిని ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. అందులో భాగంగా జిల్లా కేంద్రం అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. దీనితో మండలంలోని రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ లైన్‌మెన్‌గా ఆచంట ఆదినారాయణ

విశాలాంధ్ర - యలమంచిలి: ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని యలమంచిలి లైన్ మెన్‌గా పనిచేస్తున్న ఆచంట ఆదినారాయణ ఉత్తమ లైన్ మెన్‌గా అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని గురువారం పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఏపీఈపీడిసిఎల్ జిల్లా అధికారి ఎమ్.శ్యామ్ బాబు చేతుల మీదుగా ఈ మేరకు ఆదినారాయణ ప్రశంసా పత్రాన్ని కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సహచర సిబ్బంది ఆదినారాయణని అభినందించారు.

జెండా పండగకు విద్యార్థులు కావలెను

విశాలాంధ్ర - కే.కోటపాడు: ఆగస్టు 15 విద్యార్థులకు ఎంతో ఇష్టమైన రోజు. విద్యార్థులు లేనిదే జెండా పండగ పరిపూర్ణం కాదు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎంతో ఉత్సాహంగా ఉండాల్సిన విద్యార్థులు కొందరు పలు ఇబ్బందులకు గురైన సంఘటన ఇక్కడ చోటుచేసుకుంది. మండల కేంద్రం కే.కోటపాడులో ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజీ, హైస్కూలు, మూడు ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్నాయి. అయితే ఏ కార్యక్రమానికైనా ఉత్సాహంగా ముందుకు వచ్చే అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం తన పాఠశాలలో చదివే కొందరు విద్యార్థులను పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగురవేసే జెండా కార్యక్రమానికి ఆయా అధికారుల ఆహ్వానం మేరకు పంపారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్, రెవెన్యూ, ఎంపీడీవో తదితర కార్యాలయాల్లో ఎగరవేసే జెండా కార్యక్రమానికి విద్యార్థులు హాజరయ్యారు. ఒక్కో కార్యాలయం వద్ద కనీసం అరగంట పైనే నిల్చోవాలి. వరుసగా కార్యాలయాల వద్ద అదే విద్యార్థులు నిలబడటం ఎండ కూడా తీవ్రంగా ఉండటంతో పలు ఇబ్బందులకు గురయ్యారు. ఒక సందర్భంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో మధ్యలోనే విద్యార్థులు వెనుదిరగడంతో రెవెన్యూ సిబ్బంది వారిని సముదాయించి కొద్దిసేపు నిల్చోబెట్టారు. అలాగే మరికొన్ని కార్యాలయాల సిబ్బంది ఇదే విద్యార్థుల వద్దకు వచ్చి మా ఆఫీసు వద్దకు రండి అంటూ బ్రతిమిలాడటం కనిపించింది. అలా ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థులే కాకుండా మిగిలిన పాఠశాల విద్యార్థులను కూడా ఆయా కార్యాలయాల అధికారులు ఆహ్వానిస్తే భావ్యంగా ఉండేదని పలువురు అంటున్నారు.

మునగపాకలో జాతీయ జెండాకు అవమానం

విశాలాంధ్ర - మునగపాక: స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) అంటే స్వాతంత్ర్యం వచ్చిన రోజని అధికారులు మరచిపోయి పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు ఒక పూట దొరికే సెలవని ఉపాధ్యాయులు, అధికారులు చాలా ఏళ్లగా అనుకుంటూ వస్తున్నారు. అంతటితో ఆగకుండా ఏదో తూతూ

జెండాను తిరగేసి ఎగరవేసిన అధికారులు

మంత్రంగా జెండా వందనం పేరుతో ఒక పూట గడిపేస్తే మరో పూట సెలవు వస్తుందని హడావుడిలో చాలామంది అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలను తిరగేసి ఎగరేసిన సందర్భాలు అనేకం చూసాం. మారతారులే.. మార్పు వస్తుందిలే అని ఆశించినా ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదు. మండల కేంద్రంలో సచివాలయం-2లో సిబ్బంది జాతీయ జెండాకు తీవ్ర అవమానం చేశారు. జెండాను తిరగేసి ఎగరవేసి వెళ్లిపోయారు. కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా తప్పును తెలుసు కోకుండా హడావుడిగా బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేసేసి చేతులు దులిపేసుకుని వెళ్లిపోయారు తప్ప జాతీయ జెండాను ఎలా కట్టాలో కూడా తెలియని పరిస్థితుల్లో అధికారులు సిబ్బంది ఉండడం సిగ్గుచేటు. ఇప్పటికైనా తప్పులు తెలుసుకొని జెండాను సరి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
అనకాపల్లి జిల్లాలో ఈ కింది కేంద్రాల్లో పని చేయుటకు కనీస విద్యార్హత ఇంటర్, ఆపైన చదివి జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి తెలుగు భాషలో స్పష్టంగా రాయడం, చదవడం వచ్చి ఉండాలి.
తేది: 18-8-2024వ తేదీన ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
అనకాపల్లి విశాలాంధ్ర కార్యాలయంలో అర్హత రాత పరీక్ష నిర్వహించబడును. ఆసక్తి ఉన్న వారు 18వ తేదీ ఉదయం 9.30 గంటల్లోగా వాట్సాప్‌లో గాని నేరుగా గాని తమ పేర్లు నమోదు చేసుకోగలరు. అదేరోజు మధ్యాహ్నం 2 గం.ల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించబడును.
ఖాళీలు: అనకాపల్లి టౌన్, అనకాపల్లి కలెక్టరేట్, చోడవరం రూరల్, రోలుగుంట, బుచ్చయ్యపేట, నర్సీపట్నం రూరల్, నాతవరం, సబ్బవరం కేంద్రాల్లో పని చేయాలి.
సంప్రదించాల్సిన చిరునామా:
కొండలరావు, విశాలాంధ్ర బ్యూరో చీఫ్
విశాలాంధ్ర కార్యాలయం, దుర్గా లాడ్జి వీధి, నర్సింగరావుపేట, రామచంద్ర థియేటర్ వెనుక, అనకాపల్లి.
సెల్: 9291900805, 9573385159.

హోం మంత్రి చే అవార్డు తీసుకున్న కేడిపేట ఎస్సై

విశాలాంధ్ర-గొలుగొండ: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా గురువారం మండలంలో పలువురు అధికారులు ఉత్తమ ప్రతిభ పురస్కార అవార్డులు స్వీకరించారు. గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ఎం ఉపేంద్ర, చీడిగుమ్మల పంచాయతీలో అంగన్వాడి సెంటర్ రెండులో విధులు నిర్వహిస్తున్న రుత్తల సత్యవతి ఉత్తమ ప్రతిభ పురస్కారాలు అందుకున్నారు అలాగే గొలుగొండ సెక్షన్లో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న దేవార్జున్ విద్యుత్ శాఖ ఎస్ ఈ. చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

వాడ వాడలా ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రపంచదేశాల కన్నా భారతదేశమే మిన్న

జీవీఎంసీ జోన్-2 కమిషనర్ జి.శైలజవల్లి

విశాలాంధ్ర-కొమ్మాది : జీవీఎంసీ 5,7 వార్డుల పరిధి స్వతంత్రనగర్ లో ఆర్.ఎస్.ఎ.వెల్ఫేర్ యూత్ అసోసియేషన్,స్వతంత్రనగర్ గ్రామ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా78వ స్వాతంత్రదినోత్సవ వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జీవీఎంసీ జోన్-2 కమిషనర్ జి.శైలజవల్లి ముఖ్యఅతిథిగా విచ్చేసి జండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...స్వతంత్ర సమరయోధుల ఆశయాలను ప్రజలందరూ గ్రహించి త్యాగమూర్తుల ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనికోరారు.ఎందరో మహాత్ముల ప్రాణత్యాగఫలం వలన దేశ ప్రజలంతా భారతావనిలో స్వేచ్ఛ జీవులుగా బతుకుతున్నామని గుర్తుచేశారు.స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మనంఎన్నడూ మరువరాదని వారి ఆశయసాధనకు నేటి యువత మరింతముందుకు సాగి భారతదేశ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేయాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎ అధ్యక్షులు పోలిమాటి సునీల్ కుమార్,కార్యదర్శి అధికారుల కాళిదాసు, కోశాధికారి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు ఉగ్గిన నాగరాజు,దత్తిహరికృష్ణ,పీ.ఎం.దయానంద్, కరకానీ ఈశ్వరరావు, నమ్మి శశి యాదవ్, గంటా సురేష్, తేలుకోటి మురళి, మహమ్మద్ అలీ, ఏమిరి విజయ్, జోగేశ్వరపాత్రో,వాసిపిల్లి బండియ్య,ఇరోతి అప్పారావు,కొత్తల శ్రీను,దీపక్ పాల్గొన్నారు.

చోడవరం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక న్యాయస్థానముల సముదాయంలో 9వ అదనపు జిల్లా జడ్జి రత్నకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఏ.డి.ఎం.సూర్యకళ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్, న్యాయవాదులు, సిబ్బంది చేసిన గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు ఎల్. వినయ్ కుమార్ జెండా ఎగురవేయగా, గోవాడ సుగర్స్ లో ఎం.డి. వి.సన్యాశి నాయుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల తదితర చోట్ల ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్.రాజు జాతీయ జెండా ఎగురవేయగా, తహశీల్దారు, పంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సూర్యనారాయణ, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏ.డి.ఈ వి.కె.గౌరీ ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎం.డి.ఓ. రమామణి, ఎం.పి.పి. గాడి కాసమ్మ, మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్ లు జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. వాకర్స్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ భవనం వద్ద జరిపిన జాతీయ పండుగలో అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు పతాకావిష్కరణ చేశారు. ధవళ వస్త్రాలు, నెత్తిన తెల్లటి టోపీ పెట్టుకొని జాతీయ పతాకావిష్కరణ లో వాకర్స్ పాల్గొన్నారు.. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, ఉపాధ్యక్షులు గొట్టి వాడ అప్పారావు, నాకు అప్పారావు, సంయుక్త కార్యదర్శిలు మనోహర్, పైడారావు, నాగూర్, జి.నాగే శవరరావు.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు లో వేడుకలు...

కె కోటపాడు: మండల కేంద్రం కే కోటపాడులో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద ఆయా అధికారులు జండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ బంగారు వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసిల్దార్ రమేష్‌బాబు, స్థానిక పోలీస్ స్టేషన్, అయ్యన్న పాఠశాలల వద్ద సిఐ స్వామి నాయుడు జండా ఎగరవేశారు. అలాగే మండలంలోని పలు పాఠశాలల వద్ద ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగరవేశారు. ఆటల్లో ప్రతిభ చూపించిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పెదగంట్యాద: గురువారం చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ స్కూల్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన గాజువాక మండలం సీనియర్ పోస్ట్ మాస్టర్ పి.తిరుపతి రావు గారు జెండా ను ఆవిష్కరించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విలువలుతో కూడిన విద్య ను అభ్యశించాలని, క్రమశిక్షణ తో మెలిగి, ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధన కొరకు కృషి చేయాలన్నారు. పాఠశాల డైరెక్టర్ పాలవలస. భాస్కరరావు మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యము వచ్చిందని అలాంటి దేశ నాయకుల అడుగుజాడల్లో మనందరం నడచుకోవాలని తద్వారా నవ సమాజ నిర్మానాణినికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమం లో విద్యార్థులు నిర్వహించిన పాటలు, పిరమిడ్స్, మార్చ్ ఫాస్ట్, నృత్యప్రదర్శన లు తల్లిదండ్రులను ఎంతగానో ఆకర్శించాయి. విద్యార్థులు దేశభక్తి నినాదాలుతో ప్రాంగాణంను హెూరేత్తించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాడెంట్ రమాదేవి, ఉపాధ్యాయినిలు శ్వేతా, ప్రణతి, అమరావతి, పద్మావతి, విజయ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెదగంట్యాద : 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 75వ వార్డులో పలు చోట్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. 75వ వార్డు కార్పొరేటర్, జివిఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారు నడుపూరు ఉన్నత పాఠశాలలో , దుర్గవానిపాలెం, సీతానగరం, గొడ్డివానిపాలెం, నెల్లిముక్కు ప్రాథమిక పాఠశాలలలో అలాగే చిన కోరాడ కమ్యూనిటీ హాలు వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ సందర్భములో ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలం మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం అని ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతతో మెలిగి దేశం అభివృద్ధిలో తమ తమ పాత్రలు పోషించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి,నాయకులు టేకేటి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, పులి శ్రీరామ రెడ్డి,దొమ్మేటి సోము నాయుడు,కాకినాడ అప్పల రాజు గంట్యాడ గురుమూర్తి, వరదేశి,అప్పారావు, వారితో పాటుగా నడుపూరు హై స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస రావు,అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

విశాలాంధ్ర- పెందు ర్తి: సమాజంలో విభిన్నప్రతిభా వంతులను అన్ని విధాలుగా ప్రోత్స హించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. పెందుర్తి మండలం, ఎస్ ఆర్ పురం గ్రామంలో గల సమత జూనియర్ విభిన్న ప్రతిభావంతుల కళాశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 10 నుండి 14 వరకు కల్చర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహకారంతో పారా స్పోర్ట్స్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీ లో క్రికెట్, వాలీ బాల్, కబాడీ, కోకో రన్నింగ్ క్యారమ్స్, చెస్ , మ్యూజికల్ చైర్ వంటి వంటి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ఇండిపెండెన్స్ డే సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్‌చే బహుమతులు అందచేసారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం వారికి ప్రాధాన్యత కల్పిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో ట్రైన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ సౌత్ ఇండియా మేనేజర్ సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, కల్చర్ ఫౌండేషన్ అధినేత పేర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అజయ్ పురంలో గిరిజనుల వినూత్న నిరసన

విశాలాంధ్ర-మాడుగుల: మండలంలో తాటిపర్తి పంచా యతీ శివారు అజయ్‌పురంలో గ్రామంలో స్వాతంత్ర దినో త్సవం సందర్భంగా గురు వారం వినూత్నంగా నిరసన తెలిపారు. అర్ధనగ్నంగా ఆకులు చుట్టుకొని నెత్తిన అడ్డాకుల టోపీలు పెట్టుకొని 78 ఏళ్లుగా స్వతంత్ర ఫలితాలు అందలేదని, గ్రామానికి రోడ్డు, తాగునీరు, విద్యా, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు లేవని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కార్లి భవాని మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర 78వ దినోత్సవమని, కాని నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలకు ఐదోవ షెడ్యూల్లో చేరిస్తేనే నాన్ షెడ్యూల్ ఏరియా గిరిజనులకు స్వాతంత్రం వచ్చినట్టు అవుతుందన్నారు. ఆదిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేసారు. స్వాతంత్రం వచ్చి 78 వసంవత్సరం అడుగు పెడుతున్నప్పటికీ గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలు రోడ్లు, మంచినీరు, కరెంటు, రేషన్ కార్డులు, క్యాస్ట్ సర్టిఫికెట్లు సబ్సిడీ లోన్లు, వ్యవసాయ మోటర్లు అనేకమైన గిరిజనులకు సబ్సిడీపై వచ్చినటువంటి సౌకర్యాలు అందడం లేదన్నారు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు విద్య వైద్యం వంటి సదుపాయాలకు గిరిజనులు నేటికి ఆమడ దూరంలో ఉన్నారని తెలిపారు అభివృద్ధికి నోచుకోలేక రోడ్లు సౌకర్యాలు లేక వెనకబడిన గ్రామాల్లో నేటికీ డోలి మూతలు తప్పడం లేదన్నారు. గిరిజనుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న పాలకవర్గాలు ఇప్పటికైనా గిరిజన గ్రామాలలో లింక్ రోడ్లు సదుపాయాలు కల్పించాలని, నాన్ షెడ్యూల్డ్ ఏరియా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వంతాలకేశ్వరావు, మచిరాజు, పోతురాజు, రాజులమ్మ, గ్రామ పెద్దలు పిల్లలతో సహా గిరిజనులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు డిజిటల్ సర్టిఫికెట్లు పంపిణీ

ఆర్ఎంపి వైద్యులకు డిజిటల్ సర్టిఫికెట్లను

విశాలాంధ్ర -ఆనందపురం: గురువారం వేములవలస ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా న్యూరాలజిస్ట్ డాక్టర్ సునీల్, రాష్ట్ర ఫెడరేషన్ ముఖ్య సలహాదారులు,డాక్టర్ ఎన్.ఎల్.రావు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంఘం ప్రారంభించి 18 సం: పూర్తి అయిందని పాత మోడల్ లో ఏర్పాటు చేసిన సభ్యత్వ సర్టిఫికెట్లను, నేడు నడుస్తున్న నూతన టెక్నాలజీ తో క్యూఆర్ కోడ్లను ప్రవేశపెడుతూ, నూతన సభ్యత్వ సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సంఘ వ్యవస్థాపకుడు జంగం జోషి, జోనల్ కార్యదర్శి ఎన్ సుగుణేశ్వరి, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ సెక్రటరీ కోన ప్రకాష్ లు నడిపించారు. త్వరలోనే మూడు జిల్లాలకు నూతన విధాన సభ్యత్వ పత్రాలను అందజేస్తామని జోషి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, పచ్చిపులుసు కనకారావు, వడాల వినోద్ ,కోటేశ్వరరావు, శ్రీమతి అను, జి.బి. రాజు,చోడవరం అమిత్ కుమార్,శ్రీమతి విజయ, రఘు, వివిధ మండలాల నుండి గ్రామీణ వైద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బ్రిటిషర్లకు ఎదురొడ్డిన ధీశాలి గౌతు లచ్చన్న

విశాలాంధ్ర-విశాఖపట్నం : స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్నకు హర్ ఘర్ తిరంగా ఉత్సవాలు సందర్భంగా పలువురు ఘన నివాళులు అర్పించడం జరిగింది. నగరంలోని కోర్టు దగ్గర గల విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, విశాఖ ఎంపీ శ్రీ భరత్, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, చిరంజీవి తదితరులు పాల్గొనడం జరిగింది. తెలుగు వారి రాజకీయ జీవనములో స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ప్రభావితము చేసిన నాయకుడు లచ్చన్న అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. సర్దార్ గౌతు లచ్చన్న గారి జీవితం విశాఖ నుంచే ప్రారంభమైందని విశాఖజిల్లా యాతా, శెట్టిబలిజ ,గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజు గౌడ్ యాత తెలిపారు . ఆగస్టు 16వ తారీఖున గౌతు లచ్చన్న 115వ జయంతిని పురస్కరించుకుని జడ్జికోర్టు సమీపాన గల గౌతు లచ్చన్న విగ్రహం వద్ద ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించబడునని. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజు గౌడ్ యాత తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ యాత మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించి ఎన్నో సార్లు జైలుశిక్ష అనుభవించారన్నారు. దేశం కోసం పోరాడిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. ఆయన పేరిట కమ్యూనిటీ హాల్, కల్యాణ మండపం ఏర్పాటు, అనకాపల్లి రోడ్డులో 5 ఎకరాల స్థలంలో స్మారక భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. గౌతులచ్చన్న విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సయ్యద్ ముస్తఫా ,ఆహద్, సూరిబాబు శివకుమార్, నాయుడు, రమేష్ ,సంపత్ సాయి తదితరులు పాల్గొన్నారు

బొత్స కు నక్కపల్లిలో స్వాగతం పలికిన వైకాపా శ్రేణులు

విశాలాంధ్ర-నక్కపల్లి : స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి తిరిగి వస్తుండగా నక్కపల్లిలో గురువారం సాయంత్రం మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో వైకాపా శ్రేణులు నక్కపల్లిలో స్వాగతం పలికారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ను పార్టీ శ్రేణులు సత్కరించారు. విశాఖ ఉమ్మడి జిల్లాలో రానున్న కాలంలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు ప్రతిక్షణం కష్టపడదామని ప్రతి కార్యకర్తకు అండగా ఉందామని ఆ విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని బొత్స సూచించారు. బొత్స సత్యనారాయణ కలిసిన వారిలో నక్కపల్లి ఉప సర్పంచ్ వీసం రాజు, జిల్లా వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, జిల్లా బీసీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ, మామిడి వరహాలు, మేస్త్రి నానాజీ, దొరబ్బాయి, ముద్ద శ్రీను తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఘనంగా శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కొమ్మది: 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, కొమ్మాది జంక్షన్ కార్పెంటర్ కోలనీలో గురువారం శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవ కార్యక్రమానికి కార్పొరేటర్ మొల్లి హేమలత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నిత్యార్చనతో ప్రారంభమై పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించి, అనంతరం అలంకరణచేసి ప్రత్యేక కుంకుమార్చన పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు మావుదూరు విజయ్ శర్మ,వేముకోటి పవన్ శర్మ, ముక్కువిల్లి సాయిశ్రవణ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ప్రాంగణంలోభారీ అన్న సమారాధన లి"అన్నసంతర్పణ"లి జరిపించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,టిడిపి సీనియర్ నాయకులు వాండ్రాసి అప్పలరాజు పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమంలో కొండపు రాజు, నబ్బువరపు సూర్యనారాయణ,యు.లక్ష్మి, సిరికి నరసింగరావు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-పాయకరావుపేట : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ పాయకరావుపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద మండల మాల నాయకులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ వద్దు దళితుల ఐక్యతే ముద్దు సుప్రీంకోర్టు తీర్పును పునః పరశీలన చేయాలంటూ నినాదాలతో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పెదపాటి మేఘరంజన్, నెలపర్తి అర్జున్ రావు, ఇంజరపు సూరిబాబు, నెలపర్తి నాగరాజు, పులగల బద్రరావు, పెయ్యా నానాజీ, మణి కుమార్, సింహాచలం, జల్లు విజయ్ కుమార్, ముక్కుడిపల్లి దాసు, తాటిపాక లోవరాజు, పల్లా ప్రసాద్, చిరుకూరి పేర్రాజు, ఐ. ఎస్. మూర్తి, కువల కుమార్, గారా రమేష్, గారా చంటి, గుర్రే మోషే, పల్లా బాల, ఏనుగుపల్లి అప్పారావు, ఏనుగుపల్లి శ్రీను, గుల్లా శివ, బందుల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.